తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, అక్టోబర్ 27, 2025 | సంపుటి-1 సంచిక-314 పేజీలు-07
The Largest Readers Local Digital Daily



## ఎక్సైజ్ అధికారుల దాడులు

- 115 లీటర్ల కల్తీ కల్లు పట్టివేత
- ముగ్గురుపై కేసు నమోదు

సిరి ఎఫెక్ట్

అల్లాదుర్గం, అక్టోబర్ 26(సిరిన్యూస్):అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించి కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఎక్సైజ్ ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిల్వర్ హైవేపై నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై కల్తీ కల్లు విక్రయాలు నిర్వహిస్తున్న సత్యనారాయణ గౌడ్, ప్రభాకర్, మహేష్ గౌడ్ పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. సిరి దినపత్రికలో కల్తీకల్లుపై వచ్చిన కథనాలకు మండలంలో ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా దాడులు చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం కూడా దాడులు చేసి కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా చిల్వర్ లో దాడులు చేసినట్లు తలిపారు. కల్తీ కల్లు విక్రయిస్తూ ఎక్సైజ్ చట్టానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా 115 లీటర్ల కల్తీ కల్లును పారబోశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.







## మోనార్క్ ఆగడాలపై
# ఉన్నతాధికారుల మౌనం!?

### మామూళ్ల మత్తులో చర్యలకు దూరం ?

- మద్యం వ్యాపారులపై మోనార్క్ అజమాయిషీ
- అధికారి చేష్టలపై విస్తుపోతున్న వ్యాపారులు
- సిండికేట్, బెల్టు దుకాణాలకు ప్రోత్సాహం
- అధికారి వసూళ్ళ నుంచి ఉన్నతాధికారులకు వాటా ?
- అధికారుల నుంచి సిబ్బంది వరకు వసూళ్లు
- లబోదిబోమంటున్న వ్యాపారులు

వివరాలు 3లో

మద్యం వ్యాపారులకు ఎక్సైజ్ శాఖలోని కొందరు అధికారులు వంత పాడుతున్నారు...ఆందోల్ నియోజకవర్గంలో ఎక్సైజ్ మోనార్క్ అధికారి తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని తాను ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు.. ఎమ్మార్పీకంటే అధిక ధరలకు మద్యం విక్రయించినా, నిబంధనలు గాలికొదిలేసినా... అక్రమంగా బ్లాక్ కల్లు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నా చోద్యం చూస్తూ కూర్చున్నారు. దీనికితోడు వారిచ్చే మామూళ్ల మత్తులో జోగుతూ, మద్యం దుకాణాల యజమానులు సిండికేట్లుగా ఏర్పడడానికి పరోక్షంగా సహకరిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది..తనపై వచ్చే ఫిర్యాదుల నుండి తప్పించుకోవడానికి ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖలో మోనార్క్ అధికారిగా చలామణి అవుతూ మద్యం వ్యాపారులను తన చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి అన్నిరకాల ప్రయత్నాలు సాగించడం అతనికి అలావాటు. చెప్పినమాట వినని మద్యం వ్యాపారులను తనదైన శైలిలో వేధించి చివరికి తాను అనుకున్న పనిని పొందడం అతనికి వెన్నతో పెట్టిన విద్య...ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు నిమ్మకుండి పోవడానికి సదరు మోనార్క్ అధికారి అందించే నెలవారీ మామూళ్ళేనని జోరుగా ప్రచారం సాగుతోంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

రేపటి సంచికలో మోనార్క్ ఆగడాలపై మరో కథనం



రైతులు దళారులను
## నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి
- నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతాంగానికి అందాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2

## అనుమతులు నిల్
# దోపిడీ ఫుల్!

### ప్రైవేటు ఆసుపత్రుల అరాచకం

- పుట్టగొడుగుల్లా ప్రైవేటు ఆసుపత్రులు..
- అర్హత లేని డాక్టర్లతో వైద్యం
- ప్రజల ప్రాణాలతో ఆటలు

25 మంది నకిలీ డాక్టర్లను గుర్తించి ఐఎంఏ జాబితా ఎక్కడ?




వివరాలు 5లో

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిబంధనలు పాటించని, అనుమతి లేని ప్రైవేటు ఆసుపత్రుల వైఫల్యాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.. జిల్లా వైద్యాధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం తో అర్హత లేని డాక్టర్లకు, ప్రైవేటు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నట్టు కనిపిస్తుంది. ఫిర్యాదు చేస్తే గానీ, పత్రికల్లో కథనాలు వస్తేనే తప్ప ప్రైవేటు వైద్యశాలలపైన చర్యలు తీసుకున్న దాఖలాలు తక్కువ. జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి క్యాంపు కార్యాలయము, జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, జిల్లా వైద్యాధికారి, జిల్లా యంత్రాంగం అంతా ఉన్న పట్టణంలోని ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరం. ప్రైవేటు ఆసుపత్రుల్లో బోర్డు పైన పేరు ఒకరిది, వైద్యం చేసేవాళ్లు మరొకరు ఉండడంతో రాత్రివేళలో అత్యవసర పరిస్థితుల్లో వచ్చినటువంటి పేషెంట్లకు ట్రైనీ డాక్టర్లతో, పార్ట్ టైం డాక్టర్లతో పబ్బం గడుపుకుంటూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోగం ఒకటైతే వైద్యం ఒకటి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

- సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)






# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్‌లోనే ధాన్యాన్ని విక్రయించాలి
- నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతాంగానికి అందాలి
- ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రంన్నీ, 33 /11 సబ్ స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ అక్టోబర్ 26 (సిరిన్యూస్) :** రైతులు దళారులను మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించాలన్నారు.ఆదివారం మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, సబ్ స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించారు.ధాన్యం సేకరణ తీరును, మాశ్చరైజేషన్ను అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ ఏ విధంగా సరఫరా అవుతుందో ఎన్ని గంటలు రైతులకు అందిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతులకు అందాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినాహాయింపునివ్వాలి

### పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి

**మెదక్ అక్టోబర్ 26 (సిరిన్యూస్) :**సర్వీస్ లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు టెట్ పాస్ కచ్చితంగా ఉండాలనే నిబంధనలను సుప్రీంకోర్టు పునర్ ఆలోచన చేయాలన్నారు.ఉపాధ్యాయులు ప్రస్తుతం ఉన్నటువంటి బోధనా విధానంలో తిరిగి టెట్ పాస్ కావాలంటే,చాలా కష్టం అవుతుందన్నారు. టెట్ పాస్ కాకపోతే ఉద్యోగం నుండి తీసివేస్తామనే విషయంపై ప్రభుత్వ ఉపాధ్యాయులు మానసికంగా చాలా అందోలన గురవుతున్నారని అన్నారు. ఈ విషయంలో బోధన లో కూడా తీవ్ర ఆటంకం ఎదురవుతుందని,ఆయన తెలిపారు. ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పు అమలు కచ్చితంగా చేయాలంటే రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఒక ప్రత్యేకమైన టెట్ పేపర్లు తయారుచేసి



సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు నిర్వహిస్తే కొంత వరకు ఉపశమనం లభిస్తుందన్నారు.

## గుర్తుతెలియని శవం లభ్యం




**చిన్న శంకరంపేట అక్టోబర్ 26 (సిరి న్యూస్) :** మండలంలోని దరిపల్లి గ్రామ శివారులో గల హల్దీ వాగులో ఒక గుర్తుతెలియని మహిళ శవం లభ్యం అయింది. ఆమె యొక్క వయస్సు దాదాపు 45-50 సంవత్సరాలు ఉంటుంది.ఆమె యొక్క నలుపు రంగు జాకెట్టు ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉన్నది.ఈ మహిళను ఎవరైనా గుర్తుపట్టినట్లయితే శంకరంపేట ఆర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారాయణ గౌడ్ నెంబరు 8712657937, 8712657894 కి సమాచారం అందివ్వాలని తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి

**చిన్నశంకరంపేట అక్టోబర్ 26 (సిరి న్యూస్) :**మండలం గవ్వలపల్లి ఎక్స్ రోడ్ లోని వైన్స్ ఎదురుగా అనుమానాస్పద వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని అంబాజీపేట గ్రామానికి చెందిన బండారి వెంకటేశం 35. ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు. మృతుడికి భార్య రేణుక, కుమారుడు సాయి తేజ (12), అభి (9) ఉన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.భార్య రేణుక ఇరువురు కుమారున్నట్లు కుటుంబీకులు తెలిపారు.





# మోనార్క్ ఆగడాలపై ఉన్నతాధికారుల మౌనం!?

## మామూళ్ల మత్తులో చర్యలకు దూరం ?

- మద్యం వ్యాపారులపై మోనార్క్ అజమాయిషీ
- అధికారి చేష్టలపై విస్తుపోతున్న వ్యాపారులు
- సిండికేట్, బెల్టు దుకాణాలకు ప్రోత్సాహం
- అధికారి వసూళ్ళ నుంచి ఉన్నతాధికారులకు వాటా ?
- అధికారుల నుంచి సిబ్బంది వరకు వసూళ్లు
- లబోదిబోమంటున్న వ్యాపారులు

రేపటి సంచికలో మోనార్క్ ఆగడాలపై మరో కథనం



**మద్యం వ్యాపారులకు ఎక్సైజ్ శాఖలోని కొందరు అధికారులు వంత పాడుతున్నారు... ఆందోల్ నియోజకవర్గంలో ఎక్సైజ్ మోనార్క్ అధికారి తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని తాను ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు.. ఎమ్మార్పీకంటే అధిక ధరలకు మద్యం విక్రయించినా, నిబంధనలు గాలికొదిలేసినా... అక్రమంగా బ్లాక్ కల్లు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నా చోద్యం చూస్తూ కూర్చున్నారు. దీనికితోడు వారిచ్చే మామూళ్ల మత్తులో జోగుతూ, మద్యం దుకాణాల యజమానులు సిండికేట్లుగా ఏర్పడడానికి పరోక్షంగా సహకరిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది..తనపై వచ్చే ఫిర్యాదుల నుండి తప్పించుకోవడానికి ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖలో మోనార్క్ అధికారిగా చలామణి అవుతూ మద్యం వ్యాపారులను తన చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు సాగించడం అతనికి అలావాటు. చెప్పినమాట వినని మద్యం వ్యాపారులను తనదైన శైలిలో వేధించి చివరికి తాను అనుకున్న పనిని పొందడం అతనికి వెన్నతో పెట్టిన విద్య...ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు నిమ్మకుండి పోవడానికి సదరు మోనార్క్ అధికారి అందించే నెలవారీ మామూళ్ళేనని జోరుగా ప్రచారం సాగుతోంది.**



(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

ఆబ్కారీశాఖ మామూళ్ల మత్తులో జోగుతున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖలోని పలువురు అధికారులు, సిబ్బంది హోదాకు తగ్గట్టుగా వసూళ్లకు పాల్పడుతున్నారని మద్యంషాపు నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. రూ.కోట్లు వెచ్చించి న్యాయంగా దుకాణాలు దక్కించుకున్నా అధికారుల నుంచి మామూళ్ల వేధింపులు తప్పట్లేదని వాపోతున్నారు. నెల వారీగా భారీ మొత్తంలో జీతం తీసుకొనే ఎక్సైజ్ శాఖ అధికారులు జీతం కంటే మామూళ్ల పైనే ఎక్కువ ఫోకస్ చేసినట్లు కనిపిస్తుంది. అదేకోవలోకి ఆందోల్ నియోజకవర్గంలోని మోనార్క్ అధికారి ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. మద్యం విక్రయాలను బంగారు బాతుగా భావిస్తున్న అబ్కారీ శాఖ అధికారులు వైన్స్ డీలర్లు చెప్పిందే వేదంగా సెలెక్టెడ్ వైన్స్ కు మాత్రమే డిమాండ్ ఉన్న మద్యం సరఫరా చేస్తూ, మద్యం సిండికేట్లను ప్రోత్సహిస్తూ మద్యం వ్యాపారం అంతా బెల్ట్‌షాపుల ద్వారానే సాగేలా తనవంతు పాత్ర పోషిస్తున్నారనేది బహిరంగ రహస్యమే అంటున్నారు.

### ఉన్నతాధికారులకు అందుతున్న పంపకాలు..?

ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అమలు చేయాల్సిన అధికారులు ఎక్సైజ్ చట్టాలను తుంగలో తొక్కి అందుకు ప్రతిఫలంగా మామూళ్లు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారనే చర్చ జరుగుతుంది. వసూళ్లైన మొత్తం కిందిస్థాయి నుంచి ఎక్సైజ్ ఉన్నతాధికారి వరకు ప్రతి నెలా పంపకాలు జరుగుతాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. వైన్స్ యాజమాన్యం ఇబ్బందులు అధికారులకు అవసరం లేదని, అడిగింది ఇవ్వకపోతే ఇకవారికి తిప్పలు తప్పవని, అందుకే మోనార్క్ అధికారి అడిగినంత ముట్టజెప్పి పంపిస్తారని సమాచారం. వైన్స్ లో దొరకని బ్రాండ్ మద్యం బెల్ట్‌షాపుల్లో దొరకడం దేనికి సంకేతమని అంటున్నారు. అబ్కారీ శాఖ అధికారి పుణ్యమాని ఆందోల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వైన్స్ లో దొరకని బ్రాండ్ మద్యం పల్లెల్లోని బెల్ట్‌షాపుల్లో దొరకడం, ఈ మొత్తం అక్రమ సిండికేట్ దందాకు నిలువెత్తు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇష్టారీతిగా బెల్టు దుకాణాలకు అండాదండా అందిస్తూ అందినకాడికి వసూళ్ళను చేపట్టి వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లేలా సహకారం అందిస్తున్నట్లు సమాచారం. అదే మామూళ్లు సకాలంలో చేరితే ఎన్ని ఫిర్యాదులు వచ్చినా స్పందించరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.







# ఆత్మీయంగా మహిషాసుర మర్ధినీ స్తోత్రం



**పటాన్ చెరు, అక్టోబర్ 26 (సిరి న్యూస్) :** హైదరాబాదు గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు, మీడియా స్టడీస్ విభాగాలు సంయుక్తంగా మహిషాసుర మర్ధినీ స్తోత్రం యొక్క ఆత్మీయ ప్రదర్శనను నిర్వహించాయి. సమకాలీన సృజనాత్మకతతో శాస్త్రీయ భక్తిని అందంగా మిళితం చేసిన ఈ ప్రదర్శన, గీతం విద్యార్థుల కళాత్మక ప్రతిభను ప్రదర్శించింది. గీతంలో బీఏ, బీబీఏ, సీఎస్ఈ చదివే విద్యార్థులు సుచి పాండే, శ్వేతశ్రీ, నాగభూషిత, సాయి లేఖన, విశ్వ జనని, వర్ష సత్యనారాయణ, అభ్యుదయ్ సుర, దీపక్ కుమార్, ఆనంద్ కంచి, నందిత్, రేవంత్, నిధీష్ కడవేర్లు, నితిన్ జాసన్ ఈ అద్భుతమైన గీతాన్ని ఆలపించారు. భావనతో పాటు, సంగీతాలను లలిత, ప్రదర్శన కళల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మృదురవళి దర్భ, ఆనందు మురళి రూపొందించారు. ఈ ప్రదర్శనలో చంద్రకాంత్ పెర్కషన్ల పై, మహావాది వాసు విశ్వనాథ్ వయోలిన్ పై, రాఘవ సాయి ఫ్లూట్, కీబోర్డు, ఆడియో మిక్సింగ్ లతో సహకరించారు. ఆడియో, సౌండ్ ఇంజనీరింగ్ ను మీడియా స్టడీస్ ప్రొఫెసర్ (ప్రాక్టీస్) ఎస్.ఆర్. సంజీవ్ కుమార్ నిర్వహించగా, కృష్ణ గంగాధర్ విజువల్స్ కు దర్శకత్వం వహించారు. సీతారాం వీడియో ఎడిటింగ్, ఫైనల్ మిక్స్ నిర్వహించారు. గీతం యొక్క అంతర్ విభాగ స్ఫూర్తిని ఈ సహకార నిర్మాణం ప్రతిబింబించడమే గాక, కళ, భక్తి, సృజనాత్మకతను ఏకతాటిపై జరుపుకోవడానికి, విభిన్న విభాగాల విద్యార్థులు, అధ్యాపకులను ఒకచోట చేర్చింది.

### ఆల్ ఇండియా పులుల లెక్కింపు కార్యక్రమానికి

# స్వచ్ఛంద సేవకులకు ఆహ్వానం

- **జిల్లా అటవీ శాఖాధికారి శ్రీధర్ రావు**



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 26 (సిరి న్యూస్) :** దేశవ్యాప్తంగా నవంబర్ 20 నుండి 26 వరకు నిర్వహించనున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ కార్యక్రమం విజయవంతంగా జరగేందు కు స్వచ్ఛంద సేవకులు ముందుకు రావాలని జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమం దేశంలోని అన్ని అటవీ బీట్ లలో ఒకేసారి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి బీట్ కు ముగ్గురు సభ్యులతో కూడిన బృందం అవసరమని, అటవీ సిబ్బంది పరిమితంగా ఉండటంతో, స్థానిక పట్టభద్రులు, డిగ్రీ, పీజీ విద్యార్థులు స్వచ్ఛంద సేవకులుగా ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛంద సేవకులు ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలని, సంబంధిత ప్రాంతానికి చెందిన స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొనదలచిన వారికి ప్రాథమిక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 27న సంగారెడ్డిలో ఫీల్డ్ స్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు తమ వివరాలను జిల్లా అటవీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి లో (మల్కాపూర్ క్రాస్ రోడ్ సమీపంలో) వ్యక్తిగతంగా హాజరై నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇలా నమోదు చేసుకున్నవారిలో ఎంపిక చేసిన వారికి త్వరలో ఒక శిక్షణ తరగతి నిర్వహిస్తామని తెలిపారు.

## గీతంలో అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలు




**పటాన్ చెరు అక్టోబర్ 26 (సిరి న్యూస్) :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్పోర్ట్స్ డైరెక్టరేట్ అంతర్-విశ్వవిద్యాలయ, అంతర్-కళాశాల క్రీడా పోటీలను గస్టో-2025-26 పేరిట ఈనెల 29-31 తేదీలలో నిర్వహించ నున్నది. వివిధ ప్రతిష్టాత్మక విద్యా సంస్థల నుంచి ఉత్సాహభరితమైన విద్యార్థి అథ్లెట్లను గస్టో వేదిక పైకి చేర్చనుంది. గస్టో-2025-26లో క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రో బాల్, బాస్కెట్ బాల్ వంటి ఉత్కంఠ భరితమైన క్రీడా పోటీలుంటాయి. గత కొన్నేళ్ళుగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలు అద్భుతమైన భాగస్వామ్యాన్ని ఆకర్షించడమే గాక, గీతం ప్రాంగణాన్ని నైపుణ్యం, సంకల్పం, క్రీడా స్ఫూర్తి యొక్క వేదికగా మారుస్తోంది. అథ్లెటిక్ నైపుణ్యాన్ని ప్రదర్శించే ఈ ఉత్సాహభరితమైన వేడుక యువతలో ఐక్యత, జట్టు కృషి, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. మరిన్ని వివరాల కోసం ధనిక్ 85239 91718ని సంప్రదించాలని సంస్థ ఒక ప్రకటన లో తెలిపింది.




# అనుమతులు నిల్...
# దోపిడీ ఫుల్!

## ప్రైవేటు ఆసుపత్రుల అరాచకం

- పుట్టగొడుగుల్లా ప్రైవేటు ఆసుపత్రులు..
- అర్హత లేని డాక్టర్లతో వైద్యం
- ప్రజల ప్రాణాలతో ఆటలు
- 25 మంది నకిలీ డాక్టర్లను గుర్తించి ఐఎంఏ జాబితా ఎక్కడ..?

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 26 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఎంబీబీఎస్ చేసినంత మాత్రాన స్పెషలైజేషన్ లేకుండా కలరింగ్ డాక్టర్లు పేరుతో వైద్యం చేస్తున్నారు. ఇటీవల ఒక ఆసుపత్రిలో రోగి గురక సమస్యతో చేరి మృతి చెందిన ఘటన, ఆరు నెలల్లో నలుగురు చిన్నారుల మరణాలు ప్రజల్లో ఆగ్రహం రేపాయి. ఓ వైద్యునిపై తీవ్ర ఆరోపణలు వచ్చినప్పటికీ, కేవలం ఆరు నెలల సస్పెన్షన్‌తో తప్పించుకోవడం వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. తాజాగా టాస్క్‌ఫోర్స్ బృందం జిల్లాలో పలు ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు జరిపి, ఓ ఫెర్టిలిటీ సెంటర్‌లో స్కానింగ్ గది సీజ్ చేయడంతో పాటు అనేక లోపాలను గుర్తించింది. అయితే ఈ తనిఖీల వివరాలను డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం సీక్రెట్‌గా ఉంచడం ప్రజల్లో అనుమానాలు కలిగిస్తోంది. ఇదే విషయంపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ, అధికారుల తీరు మాత్రం మారకపోవడం గమనార్హం. ఐఎంఏ ఇప్పటికే 25 మంది అనర్హ వైద్యులను గుర్తించి జాబితా పంపినప్పటికీ, శాఖ ఎందుకు చర్యలు తీసుకోలేకపోయిందో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### బయటపడ ప్రైవేట్ వైద్యుడి బాగోతం...

సంగారెడ్డి పట్టణంలో ఒక ప్రధాన ఆసుపత్రి యాజమాన్యం అర్హతలేని డాక్టర్ను ఏళ్ల తరబడిగా ప్రజలకు వైద్యం అందించి రెండు నెలల క్రితం అతని వైద్య డిగ్రీ పట్టాలు నకిలీ వని తేలడంతో అతనిని పై చర్యలు లోలోపల తీసుకొని మమ అనిపించినట్లు పలువురు గుసగుసలాడుతున్నారు. సదరు ఆసుపత్రిలో సరైన వైద్యం అందక చనిపోయిన ఘటనలు తరచూ సంగారెడ్డి పట్టణంలో చూస్తూనే ఉంటాం, ఒకవైపు ఐఎంఏ వైద్యులు అర్హత కలిగిన వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తూ స్పెషల్ టీములు తనిఖీ చేస్తున్నప్పటికీ ఇలాంటివి జిల్లాలో జరగడం పలు అనుమానాలకు తావుతీస్తుంది. ప్రైవేట్ యాజమాన్యాలు ధనావేర్చనే ధ్యేయంగా అర్హత లేని వసతులు లేని ప్రైవేటు వైద్యశాలలు ఏర్పాటు చేస అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్నారని జిల్లా ప్రజలు వాపోతున్నారు.

### అనుమతి ఒకరిది.. నిర్వహించేది మరొకరు అర్హతలేని వైద్యుడితో ట్రీట్మెంట్..

మండల కేంద్రమైన పుల్కల్లోని శ్రీద హస్పిటల్ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధి కారి నాగనిర్మల శుక్రవారం సీజ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోచారం గ్రామానికి చెందిన మహేశ్ కు ఈ నెల 20న కాలుకు దెబ్బ తగలడంతో పుల్కల్లోని శ్రీద ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వెళ్లాడు. అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ యాద గిరి మహేశ్ కాలును పరీక్షించి ఎక్రే తీయిం చారు. కాలుకు ఎలాంటి గాయం కాలేదని, మూడు వారాల పాటు కట్టు కడితే నొప్పి తగ్గిపోతుందంటూ సలహా ఇచ్చారు. కట్టు కట్టుకుని రెండు రోజులైనా మహేశకు కాలు నొప్పి ఎంతకూ తగ్గలేదు. దీంతో బాధితుడు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుప త్రిలో ఆర్థోపెడిక్ డాక్టర్ను సంప్రదించగా కాలుకు ఫ్యాక్చర్ అయిందని నిర్ధారించారు. దీంతో అక్కడ మహేశ్ కాలుకు చికిత్స చేయిం చుకున్నారు. అనంతరం పుల్కల్లోని శ్రీద ఆసుపత్రికి వెళ్లి అక్కడ వైద్యం చేసిన డాక్టర్ యాదగిరిని నిలదీశారు. కాలుకు ఫ్యాక్చర్ కాలేదని చెప్పడంతో తాను అనేక అవస్థలు పడ్డానం టూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీద ఆసుపత్రిలో నకిలీ డాక్టర్ వైద్యం చేస్తున్నారంటూ డి ఎం అండ్ హెచ్ ఓకు, పుల్కల్ పోలీసులకు పిర్యాదు చేశారు. శ్రీద ఆసుపత్రిని సీజ్ చేశారు. హస్పిటల్ అర్హత కలిగిన వైద్యుడి పేరుతో నమోదయినప్పటికీ, ఆయన హస్పిటల్ కు హాజరుకావడంలేదని, అర్హతలేని వైద్యుడు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు విచారణలో తేలింద న్నారు. నిబంధనలు పాటించకపోవడంతో ఆసు ప్రతిని సీజ్ చేసి నిర్వహకులకు నోటీసు జారీ చేసినట్లు తెలిపారు.

### ఆపరేషన్ చేసి గైడ్ వైరు మరిచారు

రోగి అరుణకు గతంలో వేరికోస్ సర్జరీ చేసిన వైద్యుడు ఆమె నరాల్లోనే గైడ్ వైర్ను వదిలేశాడు. దాదాపు పది నెలల పాటు గైడ్ వైర్ నరాల్లోనే ఉండటంతో అది మెల్లిమెల్లిగా రక్తంలో ప్రవహించి మెడ వరకు చేరుకుంది. సీటీ వినోగ్రామ్ పరీక్ష చేయించిన అనంతరం మేము ఈ విషయాన్ని ధృవీ కరించి వెంటనే డాక్టర్ సందీప్ మల్హోత్రా అరుణకు ఆపరేషన్ చేసి గైడ్ వైర్ ను ఆమె శరీరం నుండి బయటకు తీశారు. సంగారెడ్డి రూరల్ సీఐ క్రాంతి కుమార్, రోగి అరుణ లిఖిత పూర్వక ఫిర్యాదు మేరకు చరిత ఆసుపత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలియజేశారు.

### స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం పర్యవేక్షించినప్పటికీ చర్యలు శూన్యం...

స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం సంగారెడ్డి జిల్లాలో వివిధ ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగింది. వెల్నెస్ హాస్పిటల్, ఎస్. వి. హాస్పిటల్, సన్ రైస్ హాస్పిటల్, కీర్తి హాస్పిటల్, లలిత ఫెర్టిలిటీ అండ్ లాప్రోస్కోపీ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది, హాస్పిటల్ కి సంబంధించిన పర్మిషన్స్, చార్జెస్ లిస్ట్, స్టాఫ్ క్వాలిఫికేషన్ వివిధ రికార్డులను పరిశీలించారు. కీర్తి హాస్పిటల్, లలిత ఫెర్టిలిటీ అండ్ లాప్రోస్కోపీ సెంటర్ ను పరిశీలించి స్కానింగ్ సెంటర్ కు సంబంధించిన రికార్డులు జిల్లా వైద్యాధికారి ఆఫీస్ కు ఆన్లైన్లో సబ్మిట్ చేయనందుకు స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేయడం జరిగిందని తెలియజేశారు. చెదురు ముదురు ఘటనలు ఫైన్ లతో సరిపెట్టుడు తప్ప.. శాశ్వత చర్యలు తీసుకున్న దాఖలాలు శూన్యం.









### ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి
### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఆదివారం కేకే భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కనీస సౌకర్యాలు లేకుండా,ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో వరుస ఘటనలు జరుగుతున్న జిల్లా అధికారులు స్పందించటం లేదని విమర్శించారు. రాష్ట్ర టాస్క్ పోర్స్ అధికారుల నివేదిక బయట పెట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా లో 17 ప్రైవేట్ ఆసుపత్రులకు పెయిన్ వేసినట్టు వార్తలు వస్తున్నాయి.25 మంది నకిలీ వైద్యులను ఐఎంఏ గుర్తిస్తే జిల్లా ఆరోగ్య అధికారులు ఎం చేస్తున్నారని అన్నారు.తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..రాష్ట్ర అధికారులు తనిఖీ లు చేస్తుంటే జిల్లా అధికారులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. మందులు, టెస్ట్ లకు అంతు లేకుండా ఉన్నదని అన్నారు. ల్యాబ్, స్కానింగ్ సెంటర్ లను కూడా పర్యవేక్షణ చేయాలనీ అన్నారు.కనీసం స్కానింగ్ మెషిన్ కూడా తనిఖీ చేయటం లేదంటే ఆరోగ్య శాఖను వెంటనే మంత్రి గారు ప్రక్షాళన చేయాలని అన్నారు.లేనిచో ఆందోళన చేస్తామని హెచ్చరిక చేశారు.




# బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో కార్తీక మాస వన భోజనాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**అమీన్ పూర్, అక్టోబర్ 26 (సిరి న్యూస్) :** బెస్త గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భక్తి పూర్వకంగ, ఆనందభరితంగ కార్తీక మాస వనబోజనాల కార్యక్రమం బీహెచ్‌ఈఎల్ టౌన్షిప్‌లోని INTUC కార్యాలయంలో ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగ హాజరై వారితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసం పవిత్రతను గుర్తుచేసుకుంటూ, సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని వనప్రదేశంలో సమూహ భోజనాలు, భజనలు, హారతలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగ సభ్యులు మహిళలందరూ కలిసి కార్తీక దీపాలు వెలిగించి, అమ్మవారిని ఆరాధించారు. ఈ కార్యక్రమంలో బీహెచ్‌ఈఎల్ బెస్త సంఘం అధ్యక్షులు విశ్వనాధం, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు రామచంద్రం, రాజ్‌కుమార్, మదన్‌మోహన్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

- రామాలయం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్, అక్టోబర్ 26, (సిరిన్యూస్) :** ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో నూతనంగా నిర్మించబోయే శ్రీ రామాలయం భూమిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోయే రామాలయానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు, దేవాలయాలు ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించడమే కాకుండా సామాజిక ఐక్యతకు కూడా పునాది వేస్తాయి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# సదర్ ఉత్సవంలో స్టెప్పులేసిన జగ్గారెడ్డి



- సంగారెడ్డిలో ఘనంగా పెద్దగొల్ల సదర్ ఉత్సవం
- ఆకట్టుకున్న దున్న రాజుల విన్యాసాలు
- పాటలతో జోష్ తెప్పించిన గాయకులు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 26 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ లో పెద్ద గొల్ల సదర్ ఉత్సవం ఘనంగా జరిగింది. దున్న రాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. యువత అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. వారిలో జోష్ నింపేలా సింగర్స్ పాటలు పాడారు. ఈ సదర్ ఉత్సవంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడి, టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్ ఉత్సవానికి హాజరైన జగ్గారెడ్డి అందరిలో జోష్ నింపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి ప్రదర్శించారు. అనంతరం అక్కడున్న వారితో కలిసి జగ్గారెడ్డి స్టెప్పులు వేశారు. సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రతినిధులను ఈ సందర్భంగా జగ్గారెడ్డి అభినందించారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా అమీన్ పూర్

- ఆర్టీసీ కాలనీలో రూ. కోటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్, అక్టోబర్ 26, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగ తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ఆర్టీసీ కాలనీలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ, అవసరమైన నిధులను కేటాయిస్తున్నాం. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్‌లో ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. కాలనీల మధ్య అంతర్గత రహదారులను నిర్మించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తున్నాం. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములుగా ఉండాలి," అని ఆయన అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మహదేవరెడ్డి, కొల్లూరి మల్లేష్, గోపాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.






# ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

- అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్ పూర్, అక్టోబర్ 26, (సిరి న్యూస్) :** నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు, ఆదివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో క్రోమ్ వెల్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం అత్యంత అవసరం. ఇటువంటి వైద్య శిబిరాలు ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, హాస్పిటల్ సిబ్బంది, ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే

**కాంగ్రెస్ మోసాలకు చెక్ పెట్టాలంటే మాగంటి సునీతను గెలిపించాలి**

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా క్లస్టర్ 2 ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి

**మెదక్ అక్టోబర్ 26 (సిరిన్యూస్) :**జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ క్లస్టర్ 2 ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి కుమార్తె మాగంటి అక్షర తీషిర మరియు 114 కార్పొరేటర్ మాదండి శ్రీనివాసరావు లతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా కళ్యాణ్ నగర్ 80,81,82, 83,బ్లాక్ లలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కంతారెడి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భారీ మోజార్టీతో గెలుపొందడం ఖాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫల మైందని విమర్శించారు.ఆరు గ్యారెంటీ ల పేరుతో ఎన్నికలకు ముందు ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఉప ఎన్నికల ప్రచారంలో ప్రజలకు తెలిపి, బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామన్నారు.ఈ ప్రచారం లో నాయకులు సాంబశివరావు, ఉమామ హేశ్వరరావు, నాగదేవి,రామ్ చంద్రరావు, కళ్యాణ్ నగర్ కాలనీ వాసులతో పాటు మెదక్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మరియు టీం కంటారెడ్డి సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.